ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
శుక్రవారం14, ఏప్రిల్, 2023 8 పేజీలు

## విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలి



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి 2లో..

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 34
సహర్
ఉ॥ 04 : 34



# గుండె జరభద్రం



ఆకస్మాత్తుగా నిలిచిపోతున్న హృదయ స్పందన

యువతలో పెరుగుతున్న గుండె వ్యాధులు

ఉన్నట్టుండి గాల్లో కలిసిపోతున్న ప్రాణాలు

మారిన జీవనశైలి, ఆహార అలవాట్లు, దుర్వ్యసనాలే ప్రధాన కారణం

పోస్ట్ కోవిడ్ పరిణామాలు కూడా ఓ కారణమే

వ్యాక్సిన్ కారణంగా గుండెపోటు రాదంటున్న వైద్య నిపుణులు

తగినంత వ్యాయామం, నిద్రతో పాటు మంచి అలవాట్లతో నివారించవచ్చని సూచన

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

మీరు తగినంతగా నిద్రపోతున్నారా..? లేకపోతే గంటల తరబడి ల్యాప్‌టాప్ ముందో, టీవీల ముందో కూర్చుంటున్నారా..? నిరంతరం సెల్‌ఫోన్ వాడకం చేస్తున్నారా..? అయితే ఆలోచించుకోండి.. యువతలో ఆకస్మీక గుండెపోటు ఘటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో మన అలవాట్లలో మార్పులు చేసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచి ఆహారంతో పాటు తగినంత నిద్ర కూడా ముఖ్యమేనని వారు అంటున్నారు. అందరూ అనుకుంటున్నట్లుగా ఆకస్మిక గుండెపోట్లకు కోవిడ్ వ్యాక్సిన్ కారణం కాదని, మారిన జీవన అలవాట్లు, మాదక ద్రవ్యాలు, మద్యపానం అతిగా తీసుకోవడం వంటి అలవాట్లే కారణమని అంటున్నారు. అదేవిధంగా మితిమీరిన వ్యాయామం, అవసరం లేకపోయినా యాంటీ బయాటిక్స్ వినియోగించడం కూడా గుండెపోటుకు దారి తీస్తుందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.



## హత్య కేసును చేధించిన పోలీసులు



### నడిపెల్లి లక్ష్మీకాంత రావును హత్య చేసిన నిందితుల అరెస్టు... డి.సి.పి రామ్‌నాథ్ కేకన్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

తేది: 11.04.2023 మంగళవారం రోజున జరిగిన నడిపెల్లి లక్ష్మీకాంతరావు హత్య కేసు దర్యాప్తులో భాగంగా తేదీ:12.04.2023 మంచిర్యాల బస్టాండ్ దగ్గర ఒక నిందుతున్ని పట్టుకున్నామని, అతని పేరు మామిడి శ్రీనివాస్, తండ్రి : సమ్మయ్య, వయసు: 37సం॥లు, కులం:ముదిరాజ్, వృత్తి రియల్ ఎస్టేట్ వ్యాపారం, నివాసం సిసిసి, నస్పూర్, ప్రస్తుతం మంచిర్యాలలో నివాసం ఉంటున్నాడు. రెండవ నిందితున్ని సంజీవయ్య కాలనీ మంచిర్యాలలో పట్టుకున్నామని అతని పేరు దాసరి శ్రీనివాస్, తండ్రి: రామయ్య, వయసు: 50సం॥లు8, కులం: మున్నూరు కాపు, స్వంత ఊరు: నవగాం బస్తి, కాగజ్ నగర్, ఆసిఫాబాద్, ప్రస్తుతం ఇతను కూడా మంచిర్యాలలో నివాసం ఉంటున్నాడు. వీరితోపాటు వాళ్లు వినియోగించిన వాహనము, కత్తిని స్వాదీన పరుచుకున్నారు.

### జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై
## చర్యలు తీసుకోవాలి



పాఠశాల నిర్వహణపై విద్యార్థి సంఘాల ఆరోపణ

రూ.1500 ఇస్తే విద్యార్థులను పంపిస్తా

పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

## వైద్య సిబ్బంది సమన్వయంతో సేవలందించాలి

డీఎంహెచ్ఓ కె.రామకృష్ణ



బెజ్జూర్ ,ప్రభాతవార్త : బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డీఎంహెచ్ఓ రామకృష్ణ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని రోగులకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందికి సూచించారు.

## సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలి



కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

ప్రతీ ఇంట్లో రంజాన్ పండుగను జరుపుకోవాలని కుమ్రం భీం జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం కాగజ్‌నగర్‌లోని జామా మసీజ్‌ద్‌లో రంజాన్ కానుకలను పంపిణి కార్యక్రమానికి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.

# కాంగ్రెస్‌కు షాక్ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

**- కేంద్ర బీజేపీ నేతల ఆధ్వర్యంలో కండువా కప్పుకున్న మహేశ్వర్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



తనదైన శైలిలో, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నేతల్లో మంచిపేరున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి బుధవారం రోజు కేంద్ర బీజేపీ నేతలు తరుణ్‌చుగ్, రాష్ట్ర నేతలు బండిసంజయ్, ఈటెల రాజేంధర్‌ల ఆధ్వర్యంలో బీజేపీ కండువా వేసుకున్నారు. మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీలో ఉండాల వద్దా? లేదా టీఆర్‌ఎస్‌లోకి వెళ్లాల , కమలం గూటికి చేరుకోవాలా అన్న డైలమాలో పడ్డారు. ఎటూ తేల్చుకోలేని మహేశ్వర్‌రెడ్డి ఇటీవల భైంసా నుంచి చేపట్టిన పాదయాత్ర నాలుగు రోజులకే బ్రేక్ పడడం, భట్టి పాదయాత్రకు తన ఇలాఖాలతో అనుమతివ్వకపోవడంతో తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. గత నెలరోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, పార్టీ వీడాలని భావించినా ఇంత త్వరగా నిర్ణయం తీసుకుంటారని ఎవరూ ఊహించలేదు. ఇంతలోనే మహేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు.

**షోకాజు నోటీసుల రగడ.. ఏలేటి ఎత్తుగడ**

ఇటీవల వచ్చిన వార్తల కథనంతో టిపిసిసి నుంచి మహేశ్వర్‌రెడ్డికి షోకాజ్ నోటీసులు పంపింది. గంటలోపే సమాధానం చెప్పాలని మహేశ్వర్‌రెడ్డిని కోరారు. తనది ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్‌ని, తనది ఏఐసిసి పదవి కావడంతో టిపిసిసికి అర్హత లేదని ఎదురుదాడికి దిగారు. షోకాజు నోటీసులతో తీవ్ర అసహనానిక గురైన మహేశ్వర్‌రెడ్డి తన రాజకీయ ఎత్తుగడను చూపించారు. ఎవరరూ ఊహించిన విధంగా తానే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ పెద్దలను కలిసి కాషాయ కండువా కప్పుకుని రాజకీయ చతురత ప్రదర్శించారు. గురువారం రోజు ఢిల్లీ వెళ్లి ఖర్గేను కలుస్తారని అంతా భావించగా 24 గంటల్లోనే మహేశ్వర్‌రెడ్డి బీజేపీ పెద్దలను కలిసి కమలం పార్టీలో చేరారు. ఢిల్లీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తాము కాంగ్రెస్ నుంచి బరిలో ఉంటే పనిచేయమని, తమ దారి తాము చూసుకుంటామని ఏలేటి బీజేపీలో చేరాలని క్యాడర్ నుంచి ఒత్తిడి బాగా ఉంది. కార్యకర్తల మాట ప్రకారంగా ఏలేటి కమలం గూటికి చేరారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీకి ఓవర్గం నాయకులు అసంతృప్తితో ఉండగా వీరంతా ఏకమవుతున్నారు. మరోవైపు బీఆర్‌ఎస్ అసంతృప్తి వర్గం ఏకమవుతుండగా, కాషాదయ దళంలోకి ఏలేటి ఎంట్రీ ఇచ్చి అందరిని ఆశ్చర్యానికి గురిచేశారు.

# విజయ పాలకేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నర్సాపూర్(జి) మండలంలోని టెంబుర్ని తురాటి గ్రామంలోని విజయ పాలకేంద్రాన్ని గురువారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కమిటి ఏర్పాటుచేసుకుని కేవలం విజయ డైరీకి పాలు పోయాలని నిర్ణయించడం హర్షణీయమని టెంబుర్ని గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతీ పల్లె పాడిని పెంపొందించాలని అన్నారు. నర్సాపూర్(జి) మండలంలోని టెంబుర్ని పాల సేకరణ కేంద్రాన్ని సందర్శించి పాడి రైతులతో గ్రామంలోని పాల ఉత్పత్తిపై ఆరాతీశారు. పాడి రైతుల కోసం షెడ్ల నిర్మాణం, పశుగ్రామస పెంపకం అజోల్లా ఉత్పత్తి సైలేజీ గడ్డి తయారీలాంటి కార్యక్రమాలు ఉపాధిహామీ పథకంలో చేపట్టాలని డిఆర్‌డివో విజయలక్ష్మికి సూచించారు. లీడ్ డిస్టిక్ మేనేజర్ చంద్రశేఖర్‌ను విజయడైరీ ద్వారా ముద్ర రుణాలు పిఎం ఈజీపి లోన్స్‌పై అవగాహన కల్పించాలని, స్త్రీ నిధి మేనేజర్ కపిల్‌ను సిబిల్‌తో సంబంధం లేకుండా పాడి పశువులకు రుణాలు, స్త్రీనిధి కింద ఇవ్వాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారిని గ్రామంలోని పాడిపశువుల పాల ఉత్పాదకత పెంపుదల కార్యక్రమాలను ప్రణాళజక బద్దంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 10 శాతం వెన్న గల పాలకు 80 రూపాయలు లీటర్‌చొప్పున చెల్లించడం విజయడైరీ ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ప్రభుత్వ డైరీని ఆదరించడం వల్లనే ప్రభుత్వ పథకాలు సాధ్యపడుతాయన్నారు. జిల్లాలోని 35 ఎన్నుకున్న గ్రామాల్లో పాలసేకరణ పెంచడానికి పాడిపశువుల కొనుగోలుకు సహకరిస్తామన్నారు. పాల సేకరణ పరిశీలించిన మొదటి జిల్లా కలెక్టర్‌గా నిలిచిపోతారని జిల్లా డైరీ డిడి మధుసూదన్ పేర్కొంటూ పాలమిత్ర యాప్ ద్వారా పాల సేకరణ పారదర్శకంగా జరుగుతుందని, ప్రతీ 15 రోజులకు ఒకసారి బ్యాంక్ ద్వారా పాల పేమెంట్ జరుగుతుందన్నారు. గ్రామస్థుల ఐక్యతను చూసి గ్రామానికి పోతు కొనుగోలుకు సహకరించామని గుర్తుచేశారు. విజయ పెళ్లి కానుకగా 5000 రూపాయల చెక్‌ని రైతుకు, 35 మంది పాడి రైతులకు పాలక్యాన్‌లను, పది మంది రైతులకు లవణ మిశ్రమాన్ని అందజేశారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో విజయలక్ష్మి, లీడ్‌బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, పశుసంవర్ధక అధికారి డాక్టర్ శంకర్, స్త్రీనిధి మేనేజర్ కపిల్, మండల పశువైద్యాధికారి డాక్టర్ గోవర్ధన్, అదనపు డిఆర్‌డివో గోవింద్, డిపిఎం సాయి ప్రసాద్, విజయలక్ష్మి, ఎంపిడివో, తహసిల్దార్ స్త్రీనిధి అధికారులు, పాడి రైతులు, సర్పంచ్ దత్తు తదితరులు పాల్గొన్నారు. అలాగే తురాటి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో గల పాల సేకరణ పెంచడానికి రుణాలు అందజేస్తామన్నారు. భైంసాలోని బిఎంసి యూనిట్‌ను సందర్శించి రోజుకు 1800 లీటర్ల పాలసేకరణ జరుగుతుండగా పూర్తి సామర్థ్యం 3000 లీటర్లు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ గ్రామంలో పాల సేకరణ తీరును క్షుణ్ణంగా పరిశీలించి వెన్న శాతం ధర వివరాలను సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మేనేజర్ దస్రు బిఎంసి ఇంచార్జిలు సాయన్న, గజ్జారాం, సూపర్‌వైజర్ రమేష్, సంతోష్, కాంతారావు, విజయ పంపిణీ, రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీచేసిన మంత్రి అల్లోల

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం రోజు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు రెక్కాడితే గాని డొక్కాడని పేదలు తమ ఆడబిడ్డల పెళ్లికోసం అప్పులుచేసి, ఆ అప్పులకు మిత్తితలు కట్టి అనేక ఇబ్బందులు పడేవారన్నారు. ఈ ప్రపంచంలోనే భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల ఇంటి మేనమామగా మారి ఆడబిడ్డ పెళ్లికి రూ.1,00,116 కానుకగా అందిస్తున్నారన్నారు. గతంలో కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం 24 గంటలు విద్యుత్, పుష్కలంగా నీరు ఉందని మంత్రి వివరించారు. పేదలకు, వృద్దులకు, వితంతువులకు ఆసరా పింఛన్లు, మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు కేసీఆర్ అమలు చేస్తున్నారని, తెలంగాణ కోసం కేసీఆర్‌ను బలోపేతం చేయాలని, కేసీఆర్ నిండు నూరేళ్ల బ్రతికేలా దీవెనలు ఆశీర్వచనాలను అందివ్వాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్ల వెంకట్‌రాంరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, అడెల్లి ఆలయ చైర్మెన్ ఐటి చందు, పార్టీ కన్వీనర్ మాధవరావు, డిసిసిబి డైరెక్టర్ ఐర నారాయణరెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవీంధర్‌రెడ్డి, ఎమ్మార్వో సంతోష్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ సుజాత నర్సారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పది జవాబు పత్రాల మూల్యాంకనం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఇటీవల పూర్తయిన పదవ తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యంకనం నేటి నుంచి ప్రారంభించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీంధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక కొండాపూర్ వద్ద ఉన్న సేయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో మూల్యాంకనం నిర్వహించనున్నట్లు తెలిపారు. 88,561 జవాబు పత్రాలు మూల్యాంకనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఈవో తెలిపారు.

# నిర్మల్ వార్త

## హోంగార్డు కుటుంబానికి ప్రభుత్వ బెనిఫిట్స్ అందజేస్తాం

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*





హోంగార్డు కుటుంబాన్ని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అన్నివిధాల ఆదుకుంటామని, ప్రభుత్వపరంగా అందించే అన్ని బెనిఫిట్స్‌ను అందజేస్తామని నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి తెలిపారు. నిర్మల్ జిల్లా డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న, ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం గిమ్మ గ్రామానికి చెందిన నెమ్మనివార్ రాజేశ్వర్ హెచ్‌జి నం.77 హోంగార్డు నిన్న సాయంత్రం గుడిహత్నూర్ మండలం సీతాగోంది శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ సంబంధిత హోంగార్డు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బుధవారం రోజు డీఎస్పీ జీవన్‌రెడ్డి హోంగార్డు పార్థివదేహంకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం రూ.10000 ఆర్థికసహాయం అందజేశారు. హోంగార్డు కుటుంబానికి పోలీశాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన అన్ని సహాయాలను తక్షణమే అందజేసేవిధంగాచూస్తామని డీఎస్పీ తెలిపారు. డీఎస్పీ వెంట హోంగార్డు ఆర్‌ఐ రామకృష్ణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించిన మంత్రి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్‌లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కేంద్రాన్ని గురు వారం రోజు మంత్రి ఇంద్రక రణ్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మానవ శరీరంలో కండ్లు చాలా ముఖ్యమైనవని, సున్నితమైనవని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కోటి మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రెండోసారి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మున్సిపల్ చైర్మెన్, టీఆర్‌ఎస్ నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

*ముధోల్, ప్రభాతవార్త :*



తానూర్ మండలంలోని నంద్‌గామ్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటివెలు గు కార్యక్రమాన్ని గురు వారం గ్రామ సర్పంచ్ అబ్దుల్ గని ప్రారంభించారు. గ్రామ ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపివో మోహన్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



రాష్ట్ర రాజదాని హైదరాబాద్ 14వ తేదీ శుక్రవారం రోజున డా॥బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకటేశ్వర్ రావుతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన హైదరాబాద్‌లో తలపెట్టిన డా॥బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లాలోని ఒక్కొక్క నియోజకవర్గం నుండి 300 మంది చొప్పున 3 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి 900 మందిని పంపించడం జరుగుతుందని కార్యక్రమానికి హాజరయ్యే ప్రజల సౌకర్యార్థం అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి వరకు బస్సులు బయలుదేరే ప్రాంతాలకు చేరుకోవాలని, ఈ నెల 14వ తేదీ ఉదయాన్నే బస్సులు బయలుదేరాలని, హైదరాబాద్ వెళ్ళే వారికి బస్సు నంబర్, బయలుదేరే సమయం పూర్తి సమాచారం అందించాలని, బస్సులో ప్రయాణించే వారి కోసంన త్రాగునీరు, అల్పాహారం, భోజనం వసతి కల్పించాలని, వేసవి కాలం దృష్ట్యా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని , ప్రతి బస్సుకు లైజన్ అధికారి, పోలీస్ కానిస్టేబుల్, సహాయ అధికారి నియమించడం జరిగిందని, బస్సులో ప్రయాణజంచే వారి పూర్తి వివరాలు అధికారి వద్ద తప్పనిసరిగా ఉండాలని హైదరాబాద్‌లో నిర్వహించు సభకు ముందే బస్సులు చేరుకునే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమం అనందరం తిరిగి వచ్చేటప్పుడు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లైజల్ అధికారులు కార్యక్రమ సంబంధిత యాపును డౌన్‌లోడ్ చేసుకొని సక్రమంగా నిర్వహించాలని, అధికారులు సమన్వయంతో కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలని తెలిపారు.

# మంచిర్యాల వార్త

## మండల్ సిఫారసులను అమలు చేయాలి

మంచిర్యాల, ప్రభాతవార్త



గురువారం రోజు బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ బిసి జాగృతి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తానందు మండల్ కమిషన్ చైర్మన్లు పనిచేసి, బిసిలకు రిజర్వేషన్లు సాధించిన మహానీయుడు బీపీ మండల్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఎంసీ జాగృతి పట్టణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ మండల సిఫారుసులను అమలు చేయాలని గత కొన్ని సంవత్సరాల నుండి బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికి కూడా కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై మొండిగా వ్యవహరిస్తోంది కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బిపి మండల్ సిఫారుసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా బీపీ మండల్ సిఫారుసులపై రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి రాష్ట్ర భ్రుత్వం బీసీల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ యువ జాగృతి అధ్యక్షుడు మంచర్ల సదానందం, పట్టణ కార్యదర్శి వెన్నంపల్లి రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జక్కుల రాజు, బీసీ సీనియర్ నాయకులు గందె శ్రీ తిరుపతి, జక్కం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల శుద్ధికరణ, పాలాభిషేకం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎస్సీ మోర్చా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు పీక లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం రోజు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల శుద్ధికరణ పాలాభిషేకం కార్యక్రమం చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షుడు పీక లక్ష్మణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మన భారతదేశంలో పుట్టడం మన భారత ప్రజలు చేసుకున్న అదృష్టం అతను రాజ్యాంగం రాయకపోతే పరిస్థితులు ఊహించుకోవడానికి భయమేస్తుంది అని అన్నారు. అతను రాసిన రాజ్యాంగ ఫలాలను అందరికి అందే విధంగా రూపుదిద్దినటువంటి మహానుభావుడు పలు దుశాలను తిరిగి అన్ని చదివి మన దేశంలో ఉన్న పరిస్థితులు మన దేశ ప్రజలకు అనుకూలంగా రాజ్యాంగాన్ని రాసినటువంటి మహానుభావుడు ఆ మహాను భావుడిని ఈ రోజు తలుచుకోవడం చాలా సంతోషంగా ఉంది భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు ఏవైతే ఉన్నాయో వాటిని అమలుపరిచే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోడి రమేష్, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల



శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు సబ్బని రాజనర్సు, పట్టణ ప్రధాన కార్యదర్శి కనకం విజయ్, ఉపాధ్యక్షులు ఆడిచర్ల రామచందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వ చాటుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బాకి వినోద్ 6 మమతల కుమారుడు గత కొన్ని రోజుల నుండి తీవ్రమైన అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. నిరు పేద కుటుంబం రోజు కూలీపని చేసుకునే పరిస్థితి కావడంతో చికిత్సకు సరిపడ డబ్బులు లేకపోవడంతో వేమనపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోళి వేణుమాధవ్ రావు తక్షణమే ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు విషయం తెలపడంతో ఎమ్మెల్యే చిన్నయ్య వెంటనే స్పందించి ఆ చిన్నరి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఒక లక్ష యాభై రూపాయల ఎల్.ఓ.సిని ఎమ్మెల్యే చిన్నయ్య వారి కుటుంబానికి అందచేయడం జరిగింది.

## 20వ వార్డులో కంటి వెలుగు ప్రారంభం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



చెన్నూర్ నియోజకవర్గ క్యాతనపల్లి పురపాలక సంఘం పరిధిలోని 20వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బాల్క సుమన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వసతులను రికిర్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు రెండో విడుత అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని అలాగె పురపరిధిలోని అన్ని వార్డులు పూర్తి అయ్యేంతవరకు బిఆర్ఎస్ పట్టణ ఇంచార్జ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో షాదీఖాన నిర్మాణంకు 50లక్షలు మంజూరు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణంలోని షంషీర్‌నగర్ షాదీఖాన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం 50లక్షల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రత్యేక చొరవతో షాదీఖాన నిర్మాణానికి నిధులు విడుదలకు తమ వంతు సహకారం అందించారు. వారికి పట్టణ మైనారిటీ సెల్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. గురువారం టీఎస్ఈ డబ్ల్యూఐడిసి శాఖ డిఇ శ్రీనివాస్ గౌడ్, ఏఈ వినయ్‌లు షాదీఖానాను పరిశీంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ మైనారిటి సెల్ అధ్యక్షులు ఎండి ఎజాజ్, మున్సిపల్ కౌన్సిలర్ అఫ్సర్, కో అప్షన్ మెంబర్ వాజిద్, సాజిద్, బిఆర్ఎస్ పట్టణ జనరలన సెక్రటరీ కలిమ్, నాయకులు అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జైభారత్ సత్యాగ్రహ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఠాక్రే

నస్పూర్, ప్రభాతవార్త



సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మద్దతుగా శుక్రవారం మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలో నిర్వహిస్తున్న జైభారత్ సత్యాగ్రహ సభా ప్రాంగణాన్ని గురువారం ఏఐసిసి సెక్రటరీ తెలంగాణ ఇంచార్జ మాణిక్ రావు ఠాక్రే పరిశీలించారు. సభ ప్రాంగణంలో అతిథులు ఆసీనులయ్యే వేదిక, విఐపి, మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్యాలరీలను చూశారు. లక్ష మందికి పైగా హాజరయ్యే ఈ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డిసిసి అధ్యక్షులు కొక్కిరాల సురేఖ ఏఐసిసి సెక్రటరీ, తెలంగాణ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రేకు వివరించారు. మైదాన ప్రాంతంలో కలియ తిరుగుతూ నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు. ఆయన వెంట ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, సంపత్ కుమార్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ప్రచార కమిటీ కన్వీనర్ అజ్మతుల్లా తదితరులు ఉన్నారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన నూతన జియం. మోహన్ రెడ్డి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు తీసుకున్న మందమర్రి ఏరియా జియం మోహన్ రెడ్డి గురువారం రోజు ఏరియా హాస్పిటల్‌ని సందర్శించారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ యూనియన్ శాలువతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివైసిఎంఓ ఉష, డివైసిఓ ప్రసన్న కుమార్, జనరల్ సర్జన్ శ్రీకాంత్, మెడికల్ సూపర్డెంట్ శ్రీధర్, టిబిజికెఎస్ యూనియన్ సెంట్రల్ కమిటీ మెంబర్ మేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫీడర్ క్యాంటీన్ ప్రారంభిస్తున్న మందమర్రి జీయం

మందమర్రి, ప్రభాతవార్త



గురువారం మందమర్రి జియం ఆఫీస్ ఉద్యోగుల నిమిత్తం ఫీడర్ క్యాంటీన్‌ను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జియం. ఓదేలు, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఉన్నతాధికారులు యూనియన్ నాయకులు జియం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇమ్యూనిటి డ్రింక్స్ అందజేత

నస్పూర్, ప్రభాతవార్త

అధిక ఉష్ణోగ్రత దృష్ట్యా విద్యార్థుల అలసిపోకుండా నస్పూర్ మున్సిపాలిటీ పరిధలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్ యాజమాన్యం విద్యార్థులకు నిమ్మకాయ, చక్కెర, ఉప్పుతో తయారు చేయబడిన ఇమ్యూనిటి డ్రింక్ అందిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దేవన్న మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అలసట ఉండకుండా శరీరానికి విటమిన్-సి ఇమ్యూనిటి వచ్చేలా తోడ్పడుతుందని, ప్రతి రోజు విద్యార్థులకు నిమ్మరసం అందిస్తున్నామని తెలిపారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలి

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



ప్రతీ ఇంట్లో రంజాన్ పండుగను జరుపుకోవాలని కుమ్రం భీం జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం కాగజ్‌నగర్‌లోని జామా మసీజ్‌దిలో రంజాన్ కానుకలను పంపిణి కార్యక్రమానికి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు రంజాన్ కానుకలను పంపిణి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలో 3500 రంజాన్ కానుకలను అందజేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం రంజాన్ కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలు పండుగలను జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో బతుకమ్మ పండుగకు చీరల పంపిణి, క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిష్టియన్‌లకు, ముస్లీంలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని పేద ప్రజానికానికి రంజాన్ కానుకలను అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునావర్ షరీఫ్, మున్సిపల్ కమీషనర్ ఎస్.అంజయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ సుబాన్, ఎంఐఎం నాయకుడు ముబీన్, టీఆర్ఎస్ నాయకులు హబీబ్, ఎండి మతీన్ పాషా,మసీద్ మత పెద్దలు, నాయకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

అంబేద్కర్ 132 జయంతి వేడుకలను పటిస్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఈడి సజీవన్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో అంబేద్కర్ సెంటర్ కమిటి అధ్యక్షుడు బాపు ఝూడేతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటి సభ్యులు మాట్లాడుతూ శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఉదయం లుంబిని దీక్ష భూమి నుండి అంబేద్కర్ చౌక్ వదరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, అంబేద్కర్‌కు పూలమాల వేసి నివాళురల్పించిన తర్వాత అక్కడి నుండి వివేకానంద చౌక్ మీదుగా లుంబిని దక్ష భూమి వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. లుంబిని దీక్ష భూమిలో నిర్వహించే జయంతి వేడుకలకు 500 మంది వరకు హాజరయ్యే అవకాశం ఉందని, దీనికి గాను అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వచ్చిన వారికి భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరైన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటిసభ్యులు రేగుంట కేశవ్, సెంటర్ కమిటి కోశాధికారి ముంజం సాంబయ్య, ప్రధాన



కార్యదర్శి దుర్గం సుధాకర్, ఉపాధ్యాక్ష/లు వైరగడే పోశం, జాడి కృష్ణాజి, లీలారాణి, మధుకర్, దీక్షభూమి అధ్యక్షులు ముంజం మనోహర్ పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమన్వయంతో సేవలందించాలి

## - డీఎంహెచ్ఓ కె.రామకృష్ణ

బెజ్జూర్ ,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డీఎంహెచ్ఓ రామకృష్ణ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని రోగులకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందికి సూచించారు. మాతా శిశు మరణాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బెజ్జూర్ లో రోగులకు వైద్య సౌకర్యం కోసం మరి కొంత మంది వైద్యులను నియమించడానికి కృషిచేస్తామని అన్నారు. వైద్యులు తప్పనిసరిగా ప్రతీరోజు అవుట్ పేషెంట్ల సంఖ్యను 200 వరకు పెంచడానికి కృషిచేయాలని సూచించారు. ఐటీడీఏ ద్వారా అంబులెన్స్ సౌకర్యాన్ని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి రోగులకు వైద్య సేవలను అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారాం, వైద్యులు సుంకన్న, అవినాష్, హెచ్ఈఓ కోటేశ్వర్, ఐజాక్ ఉన్నారు.

# సీఓఈ కళాశాలకు విద్యార్థుల ఎంపిక

సిర్పూర్ (టి),ప్రభాతవార్త :



సాంఘీక సంక్షేమ గురుకుల సంస్థ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ కాలేజీలలో సీట్ల భర్తీ కొరకు మార్చి 5వ తేదీన నిర్వహించిన (సీఓఈ) ఎంట్రాన్స్ ఎగ్జామ్‌లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల (బాలురు) సిర్పూర్ (టి) విజయకేతనం ఎగురవేశారు. మా కళాశాల నుండి ఆరుగురు విద్యార్థులు (సీఓఈ) కళాశాలలకు ఎంపిక కావడం జరిగిందని వీరిలో నలుగురు విద్యార్థులు సీఓఈ కవిలి దొడ్డి, సీఓఈ ఈ షెక్పేట, సీఓఈ కరీంనగర్ కళాశాలలకు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్, ఆసిఫాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ పోలోజు బాలరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ , ప్రిన్సిపల్ శ్రీధర్, టీచర్స్, డి. ప్రవీణ్, వెంకటేవ్వర్లు, వినోద్‌కుమార్, అబ్దుల్ మాలిక్, భారత, రమేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# మెక్రో ఫైలేరియాల పై శిక్షణ

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



మైక్రో ఫైలేరియా పై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మైక్రో ఫైలేరియాల సర్వే కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో రాత్రి సమయాల్లోనే ఇంటింటికి వెళ్లి నిర్వహించాలని వైద్య సిబ్బందికి శిక్షణ ఇస్తూ పలు సూచనలు చేశారు. ఈ సర్వే కార్యక్రమం ఈనెల 15 నుండి 20 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సుదాకర్ నాయక్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి 3 షాబ్ షబీనా...

## -మజిదే మొయినియాలో తిలావత్ ఖురానే పాక్ షబీనా కార్యక్రమం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీ మజీదే మొయినియాలో ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మూడు రోజుల పాటు షమీనా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మజీద్ కమిటి సభ్యులు గురువారం ఒన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మసాన్ని పురస్కరించుకుని మజిదే మొయినియాలో ఈనెల 14,15,16 తేదీలలో రాత్రి 11 గంటల నుండి ప్రారంభమై సహెర్ వరకు ఉంటుందని, ఖురానే పాక్‌ను మూడు భాగాలుగా నమాజ్‌ను మౌనాలా ఆఫీజ్ నవీద్ ఉర్ రహెమాన్ ఖాద్రి, హాఫీజ్ ఓ ఖారి అబ్దుల్ హాఫీజ్ హాఫీజ్ ఓ ఖారీ ఇర్ఫాన్ అజీజ్‌లు చదివిస్తారు. మత పెద్దలు ఒక రోజులో ఒక భాగం చొప్పున మూడు రోజులలో పూర్తి ఖురానే పాక్ నమాజులలో చదిస్తారని వారు తెలిపారు. అదే విధంగా మూడు రోజుల పాటు ఉపవాసం ఉండే వారికి సహిర్‌కు భోజనాలు ఏర్పాటు చేశారని వారు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి స్యాధ్యం

## -తిర్యానిలో ఘనంగా బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

తిర్యాని,ప్రభాతవార్త;



బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కుమ్రంభీం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జి,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు,జిల్లా జెడ్పి చైర్మెన్ కోవ లక్ష్మి,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు తెలిపారు.గురువారం తిర్యాని మండల కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జి నారదాసు లక్ష్మణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి లబ్ధిదారులకు నేరుగా అందేలా చూడడం జరుగుతుందన్నారు.ప్రతి పథకాన్ని ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టడం జరుగుతుందన్నారు.బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలగమని మరోసారి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకుని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పరుచుకోవాలన్నారు.అనంతరం జెడ్పి చైర్మెన్ కోవ లక్ష్మి,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతా తిర్యాని మండలంలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరుగుతుందన్నారు.రిజర్వు ఫారెస్ట్ కారణంగా కొన్ని చోట్ల రోడ్డ నిర్మాణ పనులు నిలిచిపోయాయని అయితే అతి త్వరలో అటవిశాఖ అనుమతులు పొంది మండలంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యాన్ని కల్పిస్తామని వారు హామి ఇచ్చారు.గిరిజన రైతులు ఎదిరి చూస్తున్న పోడు భూములకు అతి త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అతి త్వరలో పట్టాలను అందించడం జరుగుతుందన్నారు.అనంతరం ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ హన్మండ్ల జగదీష్ మాట్లాడుతూ మండలంలో డిఎంఎఫ్‌టి నిధులతో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టాలని అలాగే మండలంలో ఇంకా చేపట్టాల్సి పనులను వివరించి తిర్యాని మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆయన మండల నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తిర్యాని ఎంపిపి మర్సుకోల సరస్వతి,జెడ్పిటీసీ ఆత్రం చంద్రశేఖర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ళ శ్రీనివాస్ గౌడ్,ముత్యం రాజయ్య,బొమ్మగోని శంకర్‌గౌడ్,చుంచు శ్రీనివాస్,గుణవంత్ రావు,తోట లచ్చన్న,మండలంలోని ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత పోలీసు కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తాం

**- జిల్లా ఎస్పీ డి.ఉదయ్‌కుమార్‌రెడ్డి**

**- బాధిత హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేత**

ఆదిలాబాద్, ప్రభాతవార్త: పోలీసు డిపార్ట్మెంట్‌లో విధులు నిర్వర్తిస్తూ మరణించిన పోలీసు బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో తాంసి పోలీసు స్టేషన్‌లో



విధులు నిర్వర్తిస్తూ హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఏవీ రమణారెడ్డి భార్య విజయలక్ష్మికి భద్రతకు సంబంధించిన ఎనిమిది లక్షల విలువైన చెక్కులను జిల్లా ఎస్పీ అందజేశారు. 8లక్షలలో ఆరు లక్షల విలువైన చెక్కు భార్య ఏ విజయలక్ష్మీ పేరుపై రెండు లక్షలు రమణారెడ్డి కూతురు ఏలీనారెడ్డి పేరుపై రావడం జరిగిందని, ఇరువురికి భద్రత ద్వారా సహాయ అందజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేష్‌కు మిగిలిన ప్రయోజనాలను త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలకైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని, అసోసియేషన్ సంద్రించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీసు కార్యాలయం ఏఓ యూనుస్ అలీ, సీసీ దుర్గం శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి కవితి పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచి తెలంగాణ పథకాలు

**-ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్,ప్రభాతవార్త:



దేశానికి దిక్సూచిగా తెలంగాణ పథకాలని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. పట్టణంలోని 49వ వార్డు పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు గురువారం ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. యాభై లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు, మురికి కాల్వలను నిర్మించనుండగా మున్సిపల్‌చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి పనులను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసరా పెన్షన్ 163 మంది లబ్ధిదారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. వార్డులో చేపడుతున్న అభివృద్ధి పనుల తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానికులు ఎమ్మెల్యేను శాలువా, పుష్పగుచ్ఛలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ 49వ వార్డులో ఇప్పటికే కోటి నలభై లక్షల రూపాయల నిధులతో చేపట్టిన పనులు పూర్తయ్యాయని, మరో నలభై లక్షల రూపాయలు త్వరలోనే మంజూరు కానున్నాయని పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు అందరి సంక్షేమాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం బృహత్ పథకాలను అమలు చేస్తోందన్నారు. పేద మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆత్మ డివిజన్ చైర్మన్ జిట్ట రమేశ్, కౌన్సిలర్ వెనుగంటటి ప్రకాష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, ఫ్లోర్ లీడర్ బండారి సతీస్ పాల్గొన్నారు.

# కేసీఆర్ నిర్ణయం దేశానికే ఆదర్శం

**-ఓయూ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ ఎల్చల దత్తాత్రేయ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల మహా విగ్రహాన్ని నిర్మించడం, నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం, దేశ చరిత్రలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం దేశానికి ఆదర్శమని, ఈ దేశంలో వేల కులాలు వందల మతాలు విభిన్న జాతులున్న ఈ దేశానికి మార్గ నిర్దేశ రాజ్యాంగాన్ని అందించిన, అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ, ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని, అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటకుకట్టుబడి, అతి తక్కువ సమయంలో 125, అడుగుల అంబేద్కర్ మహా విగ్రహాన్ని నిర్మించి జాతికి అంకితం చేస్తున్న దార్శనికుడు కేసీఆర్ అని ఓయూ జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ కొనియాడారు. ఓయూ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ ఎల్చల దత్తాత్రేయ మాట్లాడుతూ ఈసందర్భంగా కేసీఆర్‌ని ఆదర్శంగా తీసుకొని దేశంలోని ప్రతి రాష్ట్రంలో అంబేద్కర్ మహా విగ్రహాలను నిర్మించాలని, ముఖ్యంగా బీజేపీ పార్టీ ఈ దేశంలో అంబేద్కర్‌ని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకుంటూ దళితలపై మహిళలపై దాడులు చేస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారన్నారు. రాజ్యాంగబద్ధ సంస్థలను, దేశంలోని ఇతర రాష్ట్రాలలో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన ప్రభుత్వాలను కూల్చడం కోసం అధికారాన్ని లాక్కోవడం కోసం పావులుగా వాడుతూ, రాజ్యాంగాన్ని దాన్ని రచించిన అంబేద్కర్‌ను అవమానిస్తున్నారన్నారు. బీజేపీ ఇప్పటికైనా కేసీఆర్‌ని ఆదర్శంగా తీసుకొని దేశ నూతన పార్లమెంట్‌కు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఓయూ జేఏసీ ప్రధాన కార్యదర్శి, ఆలిండియా ట్రైబల్ జేఏసీ చైర్మన్ రవీందర్ నాయక్, జేఎన్టీయూ జేఏసీ చైర్మన్ జగన్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రఘు, అంసా నాయకులు, నామసైదులు, కొప్పుల అర్జున్ పాల్గొన్నారు.

# డీపీఆర్‌ఓగా విష్ణువర్ధన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా పౌరసంబంధాల అధికారిగా ఇ. విష్ణువర్ధన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్, అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌లను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి

ముధోల్, ప్రభాతవార్త : భైంసా పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో గురువారం భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ గార్డెన్ వద్ద నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలివెళ్లాలని కోరారు.

# 50 తునికాకుల కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలి

**- సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా నాయకులు జగన్ సింగ్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




50 తునికాకుల కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా నాయకులు జగన్ సింగ్ అన్నారు. కొమురంభీం భవన్ సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్త సమావేశంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆదిలాబాద్ డివిజన్ నాయకులు గౌరల సుభాష్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా జిల్లా నాయకులు జగన్ సింగ్ మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో తునికి ఆకుల కొనుగోలు త్వరలో ప్రారంభించాలన్నారు. అలాగే 50 తునికాకుల కట్టకు రూ.5 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా నాయకులు గౌరాల సుభాష్, ఉమ్రే నితిన్, జాడే మారుతి, సిడాం సాయికుమార్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# ఉట్నూర్ ఐటీడీఏలో నిరుద్యోగ గిరిజన జాబ్ మేళా

ఉట్నూర్, ప్రభాతవార్త:



సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఐటీడీఏ ఉట్నూర్ ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్ ఉట్నూర్‌లో నిరుద్యోగ గిరిజన యువతీయువకులు కోసం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో హైదరాబాద్‌లో ప్రముఖ ప్రయివేట్ కంపెనీల ప్రజాప్రతినిధులు సుమారు 10 కంపెనీల వారు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో 183 మంది గిరిజన యువతీ యువకులు హాజరయ్యారు. ఇందులో మొత్తం 10 కంపెనీలలో సుమారు 98 మంది గిరిజన యువతీ యువకులు ఎంపిక కావడం జరిగింది. వారు కింద చూపిన కంపెనీలలో ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు, పీవీటీజీ ఏపీఓ, ఐటీడీఏ ఏఓ, వైటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ దుర్గం శేఖర్‌కు సన్మానం

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని పులిమడుగు గ్రామ యువకులు దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్‌ను కలిసిన బాబా శ్యామ్ టైగర్ చవాన్, పులిమడుగు గ్రామ యువకులు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌ను సన్మానించారు. అలాగే దుర్గం శేఖర్ బాబా టైగర్ చవాన్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉట్నూర్ నాయకుడుని సన్మానించారు. అంబేద్కర్ జయంతికి ప్రతి ఒక్కరూ కూడా హాజరై అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ అన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

ఆదిలాబాద్,ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని భరంపూర్ గ్రామానికి చెందిన బాతూరి గంగారం గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను గురువారం మాజీ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్ పరామర్శించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీ వెంట నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ జాదవ్, తాంసి జడ్పీటీసీ రాజు, కేదారేశ్వర్‌రెడ్డి, బరంపూర్ ఎంపీటీసీ రంజిత్‌రెడ్డి, బోండ్ల వెంకటస్వామి, ఎల్‌టీ శ్రీనివాస్‌రెడ్డి, రమాకాంత్, మల్లయ్య ఉన్నారు.

# సత్యాగ్రహ బహిరంగ సభను విజయవంతం చేయండి



మందమర్రి, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా కేంద్రంలో రేపటి సత్యాగ్రహ బహిరంగ సభను విజయవంతం చేయ్యాలని పిలుపునిచ్చిన మందమర్రి పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, పీసీసీ మెంబర్ నూకల రమేష్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్ అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు నిరసనగా జిల్లా కేంద్రంలోని నస్పూర్ నూతన కలెక్టర్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఛలో మంచిర్యాల పేరుతో సత్యాగ్రహ సభ లక్షమందితో సభ నిర్వహిస్తున్నట్లు నోముల ఉపేందర్ గౌడ్, ఎండి ముజహిద్‌లు అన్నారు. ఏఐసీసీ మెంబర్ మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ ఆధ్వర్యంలో ఈ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ టిపిసిసి ప్రెసిడెంటన రేవంత్ రెడ్డి తదితర ముఖ్య నేతలు హాజరు కానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డెలిగేట్ పుల్లూరి లక్ష్మణ్, పట్టణ ఎస్సీ సెల్ అద్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, జమాల్పూర్, నర్సోజి, సుకూర్, యువజన కాంగ్రెస్ నాయకులు బందెల రంజిత్, సునీల్ కుమార్, ఎండి నయుం, శ్రీకాంత్, కనకం రాజు, చోటామియా, నరసింహ, మహిళ నాయకురాలు నూగురి రాధా, స్వరూప, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికతో యాసంగి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



యాసంగి ధాన్యం కొనుగోలును 2022-23 సన్నద్ధతపై పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం రోజు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలుకు అవసరమైన పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ఎక్కడా కూడా ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. యాసంగిలో 98000 ఎకరాలలో వరిసాగు చేయడం జరిగిందని, మొత్తం కొనుగోలు అంచనా 17 లక్షల క్వింటాల్‌లు, ఏ గ్రేడ్‌కు రూ.2060, సాధారణ రకంకు 2040 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. అనంతరం పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ రెండో వారం నుంచి వరి కొతలు ప్రారంభమవుతాయని, యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు 42 లక్షల గన్నీ బ్యాగులు అవసరం అవుతాయని, ప్రస్తుతం 28.32 లక్షల గన్నీ బ్యాగ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరకాల సదుపాయలు చేసిన వెంటనే రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, హమాలీల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఎంఎల్‌ఎ విఠల్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మెన్ లింగయ్య, రైతు సమితి అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీటిడీఓ కార్యాలయంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ జిల్లా అధికారి మణెమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని ఆరోపించారు. పాటశాలలో 12 గంటలకు పెట్టాల్సిన భోజనాన్ని 11 గంటలకే పెట్టేసి విద్యార్థులను ఇళ్లకు పంపించి ఉపాద్యాయులు సైతం 11 గంటలకే పాఠశాలలను మూసివేసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఉపాధ్యాయులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోరే కళ్యాణ్, జగజంపుల తిరుపతి, మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని ఎల్లాగౌడ్ తోటలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. రక్తదానంచేయడం వల్ల ప్రాణాపాయ సిస్తఇలో ఉన్న వారికి కాపాడిన వారవుతారని అన్నారు.

## ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో శుక్రవారం నుండి ఇంటింటికి సీపీఐ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని కుమ్రం భీం జిల్లాలోని ప్రతీ మండల కేంద్రంలో శుక్రవారం నుండి నిర్వమించి విజయవంతం చేయాలని అన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపి ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు, కార్మికులుక అనేక విధాలుగా నష్టం చేసిందని విమర్శించారు. పెంచిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి చట్టాన్ని చేయవల్సిన అవసరం ఉందని పలుడిమాండ్‌లు చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యులు భోగె ఉపేందర్, పిడుగు శంకర్, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు దివాకర్, నాయకులు హేమాజి, మహిళా సంఘం నాయకులురాలు కొముక్క, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



ప్రజల సంక్షేమమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని, ప్రజా ఆరోగ్యం పట్లశ్రద్ధ చూపి రాష్ట్ర ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతున్న సోన్ గ్రామస్థులైన చిట్యాల లసుంబాయి, కంటి ఎర్రన్నలు సీఎంఆర్ఎఫ్ కోసం ఆర్జి పెట్టుకోవడం జరిగింది. అందుకు వారి అభ్యర్థన మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు విడుదల చేయడం జరిగింది. గురువారం రోజు చిట్యాల లసుంబాయికి రూ.60,000, కంటి ఎర్రన్నకు రూ.15000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద్‌కుమార్, పిఎసిఎస్ చైర్మెన్ కృష్ణ ప్రసాద్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ లెంక బుచ్చన్న, టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ లింక వినోద్ కుమార్, గ్రామ అధ్యక్షులు శానం గంగాధర్, టీఆర్ఎస్ నాయకులు పత్తి ప్రదీప్, దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి సందర్బంగా ఫోటో ఎగ్జిబీషన్

కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :



భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. కళాశాలలోని హింది విభాగం మరియు రాజనీతి శాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను సేకరించి ప్రదర్శించడం విద్యార్థులను, అధ్యాపకులను ఆకుట్టుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి.లక్ష్మి నరసింహం మాట్లాడుతూ భారత దేశం గర్వించదగిన ప్రముఖ వ్యక్తి అంబేద్కర్ అన్నారు. హిందీ అధ్యాపకులు డి. జనార్ధన్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం మనందరికి ఆదర్శం కావాలన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సీహెచ్ రాజు, అధ్యాపకులు రాజేశ్వర్, దత్తాత్రేయ, డాక్టర్ డి. టేమాజి, జె.మహేష్, దేవేందర్,ఇ.శారద, ఆర్.కృష్ణవేణి, ఇరత అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**- పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి**

కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :



ఎస్పీయం మరియు సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఎస్పీయం ట్రైనింగ్ సెంటర్ హాల్‌లో 11 గ్రామాల కార్యదర్శులు మరియు సర్పంచ్‌లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణంలో కాలుష్యము వెదజల్లే ప్రమాదం ఉందని కావున గ్రామీణ ప్రాంతాల్లో మీరు అందరూ తప్పకుండా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా చేస్తే బాగుంటుందని, అన్ని కలిపి చేస్తే విడదీయడం చాలా కష్టమైన పని ప్లాస్టిక్ వాడకం నిధేశించడంలో సమాజంలో మార్పు రావాలని అన్నారు. అదే విధంగా పర్యావరణంలో అనేక మార్పులు చేర్పులు జరుగుతాయని దాని వల్ల ముందు ముందు చాలా ప్రమాదకరం అని కావు ప్రజలంతా చైతన్య వంతులు కావాలని ప్లాస్టిక్ మహమ్మారి నిర్మూలనకు అందరూ తప్పకుండా కృషి చేయాలని జాగృతం కావాలనీ గ్రామాలు అన్ని మోడల్ గ్రామగా తయారు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఆఫీసర్ సురేష్ కుమార్, ఎంపీడీఓ గౌరీ శంకర్, ఎస్‌బిఎం ఫణికుమార్ ఏపీఎం ముక్తేశ్వర్, ఎస్‌పిఎం జరల్ మేనేజర్ ఎంఎస్ గిరి, ఎస్పీయం చీప్ మేనేజర్ రమేష్‌రావు, తుమ్మ రమేష్, సీఈఈ ప్రాజెక్టు ఆఫీసర్ విద్యాబూషన్ వినల్, సుధీర్,అశోక్, ఆయా గ్రామాల కార్యదర్శులు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



క్యాతన్‌పల్లి పురపాలక సంఘం పరిధిలోని గద్దెరాగడిలో కాంగ్రెస్ నేత దాసరపు శ్రీనివాస్ తన కార్యాలయంలో గురువారం రోజున సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ అనైతికంగా అనర్హత వేటు వేసినందుకు శుక్రవారం రోజున భారత రాజ్యాంగ రూపకర్త శిల్పి ఆయన అంబేద్కర్ జయంతి సందర్భంగా సత్యాగ్రహ దీక్ష చేయడం జరుగుతుందని, దీన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కదిలి రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### మెరిట్‌స్కాలరిషిప్ చెక్కులను అందజేసిన మందమర్రి జీయం

మందమర్రి, ప్రభాతవార్త

ఉన్నత చదువులు చదువుతున్న ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించేందుకు సింగరేణి సంస్థ మెరిట్ స్కాలర్‌షిప్‌ను అందజేస్తుందని అందుకనే గురువారం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్‌కె1-ఏలో సపోర్టు మెన్‌గా పనిచేస్తున్న కె శంకర్ కుమార్తె, కె.సుస్మిత ఉస్మానియా మెడికల్ కాలేజ్ హైదరాబాద్‌లో ఎంబిబిఎస్ చివరి సంవత్సరం చదువుతున్న సందర్భంగా 10,000రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ పిల్లల్ని ఉన్నత చదువుల దిశగా ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

<u>వేములపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త</u>

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మొల్కపట్నం గ్రామపంచాయితీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు. గురువారం వేములపల్లి మండల మొల్కపట్నం రావులపెంట లక్ష్మీదేవిగూడెం, ఆమనగల్లు గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు పాటిస్తూ ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన చివరి గింజవరకు కొనుగోలు చేసి క్వింటాకు ధర ఏ గ్రేడుకు రూ.2060, బిగ్రేడ్ రూ.2040 మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. రైతులు రైతు పాస్‌బుక్, బ్యాంకు అకౌంటు, ఆధార్ కార్డు జీరాక్స్ కాపీలని తీసుకుని వచ్చి ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధన్ శశిధర్ రెడ్డి, సర్పంచులు చెర్కుపల్లి కృష్ణవేణిసుమన్, వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్, ఎంపిటిసిలు నంద్యాల శ్రీరాంరెడ్డి, మేక లలితరవి, ఉపసర్పంచ్



చెన్నబోయిన లక్ష్మమ్మ, సైదులు, ఏఓ రుషేంద్రమణి, ఎపిఓ అనోక్, సిసిలు చిరుమర్రి గోపినాథ్, రమణయ్య, సురేంధర్ రెడ్డి, ఎఈఓ స్వాతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పేరాల కృపాకర్ రావు, కందుల నాగిరెడ్డి, పేరాల గురువారావు, కోల పాపయ్య, పేరాల రమేష్, మేక దేవరాజ్; పల్లా వెంకన్న, మద్దెనబోయిన శ్రీను, జానకిరెడ్డి, నిర్వాహకులు యమున రాధ యాదయ్య, కోలా కళమ్మ, నాగమణి, జయమ్మ, ఝాన్సీ, సుజాత, వెంకటరమణ, మంగమ్మ, లక్ష్మమ్మ, జయమ్మ, మాధవి, రేణుకతోపాటు రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం

<u>మాడ్గులపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త</u>

ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను నాయకులు మద్దికుంట్ల దామోదర్‌రెడ్డి రైతు సంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం సామాన్య, మధ్య తరగతి ప్రజలను రైతులకు మోసపూరితమైన హామీలు చేసి గద్దెనెక్కడం జరిగిందన్నారు. వ్యవసాయానికి ఆటంకంగా మారిన మూడు నల్లచట్టాలను తీసుకువచ్చి రైతాంగం మీద తీవ్రమైన ఒత్తిడిని తీసుకురావడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. పెట్రోల్; డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచి మధ్యతరగతి కుటుంబాల నడ్డివిరిచి వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలని విద్యుత్ సంస్కరణ బిల్లు తీసుకువచ్చి రాష్ట్రాల మీద బలవంతంగా రుద్దడం చేస్తుందని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన కేంద్ర ప్రభుత్వం కేంద్ర వ్యవస్థలను,న్యాయవ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తుందని, ప్రజా వ్యతిరేక



నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్ర కన్నయ్య, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దేవిరెడ్డి మల్లారెడ్డి, కొంచెం వెంకన్న, పుల్లెంల శ్రీకర్ చిట్టి శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశం రాంబాబు, రవీందర్ రెడ్డి, సలింద్ర తదితరులు పాల్గొన్నారు.

# వేములకొండను మండలంగా ఏర్పాటు చేయాలి

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>

వలిగొండ మండలం వేములకొండ గ్రామ పంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని గత 256 రోజులుగా అఖిలపక్ష నాయకులతో కొనసాగుతున్న రీలే నిరాహార దీక్షకు బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి విచ్చేసి మద్దుతు తెలిపారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం నారాయణా రెడ్డి మాట్లాడుతూ.. వేములకొండ గ్రామానికి పక్కనే ఉన్న మత్స్యగిరి లక్ష్మీ నర్సింహా స్వామి ఆలయానికి లక్షలాది మంది భక్తులు వచ్చే పుణ్యక్షేత్రం అని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు పక్క జిల్లా ప్రజలు దేవాలయనికి వస్తారని, మండలం ఏర్పాటు చేయడానికి కావలసిన అన్ని సౌకర్యాలు వేములకొండకి ఉన్నాయని, వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వేములకొండను మండలంగా ఏర్పాటు చేయాలని గూడూరు నారాయణరెడ్డి ప్రభుత్వానికి సూచించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి రోజుకు ఒక సారైనా అవసం నిమిత్తం వేములకొండకు వస్తూ పోతూ ఉంటారని, చుట్టుపక్కల గ్రామాలకు అన్ని విధాలుగా అన్ని సౌకర్యాలు కలిగిన వేములకొండ గ్రామాన్ని



నూతన మండలంగా ప్రకటిస్తే బాగుంటుందని, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అభిప్రాయదుతున్నారని, అఖిలపక్ష నాయకులు 265 రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న ప్రభుత్వం కానీ, స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పట్టించుకోకుండా ఉండడం సిగ్గుచేటని, వలిగొండ మండలాన్ని రెండు మండలాలుగా ఏర్పాటు చేయడంలో వేములకొండ గ్రామ పంచాయతీని నూతన మండలంగా చెయ్యడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, వేములకొండ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుకుంటున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు ఎలగందుల అంజయ్య, సర్పంచ్ బోడ లక్ష్మమ్మ బాలయ్య, ఉపసర్పంచ్ సత్తయ్య, ఎంపిటీసీ రాంరెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు నగేష్, కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశం, బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్, సీపీఐ యాదగిరి, బిజేపీ బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, మహేష్, శక్తి కేంద్ర ఇంచార్జి నర్సిరెడ్డి, నాయకులు నవీన్, మచ్చేందర్ తదితరులు తెలిపారు.

# మిర్యాల సంత వేలం

<u>నూతనకల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:</u>

మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ప్రతి ఆదివారం నిర్వహించే సంత వేలంపాటను 2023/24 సంవత్సరానికి గాను వేలంపాటను గురువారం నిర్వహించగా గ్రామానికి చెందిన పెద్దింటి గణేస్ అత్యధికంగా 14 లక్షల 60 వేలకు వేలం పాట పాడి సంత హక్కులను తన సొంతం చేసుకున్నట్లు సర్పంచ్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేస్, ఉపసర్పంచ్ మన్యం రమేష్, దేవాలయ కమిటీ చైర్మన్ కనకటి పల్ల వెంకన్న, కనకటి పెద్ద వెంకన్న, శ్రవణ్, శ్రీకాంత్, నగేష్, శంకర్,



సైదులు, పంచాయితీ కార్యదర్శులు, వేలం పాట దారులు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీలు మరిచారు

**- బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్**

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>



సీఎం కేసీఆర్ దళితులకు ఇచ్చిన హమీలను మరిచారని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఉత్స వాల్లో భాగంగా బుధవారం రోజు సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ సాగర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలను మరిచారని,దళితులను అధోగతిపాలు చేశాడన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రమం పేరుచెప్పి దళితులను మోసం చేస్తున్నాడని భారతీయ జనతాపార్టీ దళితమోర్చా ప్రశ్నిస్తుందని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఏమాయే, డబుల్‌బెడ్‌రూమ్‌లు ఏమాయే, దళిత కుటుంబానికి 10 లక్షలు ఎటుపాయే అని దళితుల నోట్లో మట్టికొడుతున్న కేసీఆర్‌కు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని మండిపడ్డారు. భారతీయ జనతాపార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది వినోద్, నాయకఉలు సురేంధర్ కుమార్, సాయన్న, ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

<u>తుంగతుర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:</u>

యాదవుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్యలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో యాదవ సంఘం ఆద్వర్యంలో ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. యాదవులను ఆర్థికంగా బలోపేతం చేసినందుకు ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. యాదవులు గొర్రెల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు గోపగాని శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్, దేవాలయ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ సూరయ్య, ఉప్పుల నాగమల్లు, వీరబోయిన రాములుయాదవ్, తుంగతుర్తి గ్రామశాఖ మాజీ అద్యక్షులు కొమ్మ లింగయ్య, గంగరాజు, ఉప్పుల లింగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

<u>నర్సింహులపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త</u>

ఈ నెల 15న నిర్వహించే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమం వరంగల్‌కు అధిక సంఖ్యలో తరలి రావాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు నెలకుర్తి గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని జయపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....టిఎస్‌పిఎస్‌సీలో జరిగినటువంటి ప్రశ్నాపత్రాలు లీకేజీకి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఛలో వరంగల్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగులు తల్లితండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పంటనష్ట పరిహారాన్ని అందచేయాలి

<u>నర్సింహులపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త</u>

ఆకాల వర్షంతో పంట నష్టపోయిన వరి,మొక్కజొన్న, మామిడి పంటల రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని అందచేయాలని కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ఆకాల వర్షాలు కురిసి దాదాపు నెల రోజులు కావస్తున్న ఇంతవరకు ఏ రైతుకు పంట నష్టాన్ని అందివ్వలేదన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయాన రైతుల పంటను పరిశీలించి ఎకరాకి రూ.10వేలు ఇస్తామని ప్రకటించి ఇంతవరకు అమలు కాకపోవడం బాదాకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే రైతులను నష్ట పరిహారం అందించాలని కోరారు..